శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## గ్రామ పంచాయతీ ప్రణాళికలు పటిష్టంగా తయారుచేయాలి



**కావలి రూరల్, నవంబరు 25 ప్రభాతవార్త** గ్రామ అభివృద్దికి సంబంధించి అన్ని శాఖల అధికారులు గ్రామస్థాయిలో కూర్చోని పకడ్బందీగా గ్రామ ప్రణాళికలు తయారు చేయాలని జెడ్పీ సిఇవో చిరంజీవి తెలిపారు. కావలి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ప్రణాళికలు తయారు చేయడానికి సంబంధించిన శిక్షణా కార్యక్రమంలో శుక్రవారం జెడ్పీ సిఇవో చిరంజీవి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ ప్రజలకు ఏది అవసరమో గుర్తించి ప్రతి శాఖకు సంబంధించి విధిగా విధివిధానాలు రూపొందించాలని, అన్ని శాఖలు కలిసి ఆ గ్రామానికి సంబంధించిన ప్రణాళికలు తయారు చేసినప్పుడే ఆ గ్రామ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులను కావలి ఆర్డీవో శీనానాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా తరగతులు కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, కందుకూరు, కావలి డివిజన్‌ల ఎంపిడివోలు, ఇవోపిఆర్‌డిలు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. శిక్షణా తరగతులకు కోఆర్డినేటర్‌గా కావలి ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు వ్యవహరించారు.

## అల్లూరులో రీసర్వేపై అధికారులతో సమావేశమైన ఆర్డీవో



**అల్లూరు, నవంబరు 25 ప్రభాతవార్త** అల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ భూముల రీసర్వేపై శుక్రవారం అధికారులతో కావలి ఆర్డీవో శీనానాయక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వేల కోట్ల రూపాయలు రీసర్వేకు ప్రభుత్వం ఖర్చు పెడుతుందన్నారు. రీసర్వేపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రోజుకు 50 ఎకరాల చొప్పున సర్వే పూర్తి చేసి రిజిష్టర్‌లో నమోదు చేయాలని కోరారు. జనవరి 26వ తేది కల్లా భూముల రీసర్వే పూర్తి చేయాలన్నారు. అనంతరం అల్లూరు 1,4 సచివాలయాలను ఆర్డీవో సందర్శించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, డివిజనల్ సర్వేయర్ రాము, ఆర్ఐ సుధీర్, మండల సర్వేయర్ అనురూప్, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## పట్టణ సమైక్య ఈసీ మీటింగ్‌కు హాజరైన ట్రైనీ కలెక్టర్




**నెల్లూరు టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** నెల్లూరు అర్బన్ పట్టణ సమైక్య కార్యనిర్వాహక కమిటీ సమావేశం నగరంలోని కపాటిపాళెంలో గల సీఆర్‌సీ భవనంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ట్రైనింగ్ కలెక్టర్ జి.విద్యాధరి హాజరై సమైక్య పని విధానాన్ని, సంఘాలు బలోపేతం చేయడంలో సమైక్య పాత్ర, సభ్యుల యొక్క జీవనోపాధులు మెరుగుపరచుటకు సమైక్యాలు ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, సిబ్బంది పనితీరు ఎలా ఉంది ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అమలు జరుగుతున్నాయి తదితర అనే అంశాలపై సమైక్య అధ్యక్షులు, ఈసీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ అన్ని అంశాలను వివరించారు. ట్రైనీ కలెక్టర్‌తో చర్చించిన ప్రతి అంశానికి సరైన సమాధానము వచ్చినందుకు సంతృప్తి చెందారు. పట్టణ సమైక్యాలు స్లిమ్ సమైక్యాలు అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. ఈ సమావేశానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్ర పాల్గొని పట్టణ సమైక్యాల్లో సంఘ సభ్యులకు అందరికీ సమన్యాయం జరిగే విధంగా కృషి చేయాలని, అన్ని పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని, సంఘాల్లో వస్తున్న చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సమైక్య అధ్యక్షురాలు శాంతి, ఫాతిమా, రిజ్వానా, పద్మ, కస్తూరి, ఐబి అంకయ్య, సిఎంఎం కాంతయ్య, సీవోలు సురేష్, శ్రీనివాసులు, ఒ.ప్రసన్న, నర్మదా, అన్ని పట్టణ సమైక్య అధ్యక్షులు, ఆర్పీలు, టిఎల్‌ఎఫ్ఆర్‌పి రజనీ మొదలగువారు పాల్గొన్నారు.

## మైనర్‌బాలికపై లైంగికదాడి అంశంలో నిందితులను కఠినంగా శిక్షించాలి



**నెల్లూరు,నవంబరు25 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక డైకస్‌రోడ్డులోని ఓవెల్-14 పాఠశాలలో నాల్గవతరగతి చదువుతున్న మైనర్‌బాలికపై లైంగికదాడి జరగటం అత్యంత దారుణమని ఇందులో ప్రదాన నిందితుడితోపాటూ పాఠశాల ప్రిన్సిపాల్, సహ ప్రిన్సిపాల్, ఓవెల్ విద్యాసంస్థల కరస్పాండ్ ఆర్.వేణులను కూడా నిందితులగా చేర్చి తక్షణం అరెస్టు చేయ్యాలని విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటి నాయకులు డిమాండ్‌చేశారు. శుక్రవారం నగరంలోని స్థానిక విఆర్‌సి కళాశాలలో నింధితులను తక్షణం శిక్షించాలని డిమాండ్‌చేస్తూ కమిటీ నాయకులు గోడప్రత్తులను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆదిత్యసాయి, పి.లీలామెహన్‌లు మాట్లాడుతు ఘటన జరిగి రెండు రావాలు గడుస్తున్నా ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ లను అరెస్టు చేయకపోవటం దారుణమన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమీషన్‌కు వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేదని, రాష్ట్రంలో మహిళా కమిషన్ తీరు సరిలేదన్నారు. బాధితులు ఎన్ని విధాలుగా ప్రయత్తిస్తున్నా ఎఫ్ఐఆర్‌లో ఓవెల్‌విద్యాసంస్థల అధినేత వేణు పేరును ఎందుకు చేర్చటం లేదని ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్‌లో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్ పేరులు ఉన్నా అరెస్టు చేయకపోవటం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చఅని తెలిపారు. నిందితులకు శిక్ష పడే వరకు తమ పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళీ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**సైదాపురం, నవంబరు 25, ప్రభాతవార్త:** రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఆర్‌బికె కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు డ్రిప్ ఇరిగేషన్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్‌పై ఏ విధంగా లాగిన్ అయి రైతులకు కావలసిన పరికరాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలో అనే దానిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి, ఉద్యానశాఖ మండల అధికారి ఆనందబాబు, ఉద్యాన, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం కూలీల అరెస్టు

**ఉదయగిరి నవంబర్ 25 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని అన్నంపల్లి అటవీప్రాంతంలో ఎర్రచందనం అక్రమంగా రవాణా చేస్తున్న ఆరుగురు దళిత కూలీలను ఉదయగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కావలి డిఎస్‌పి ఎం.వెంకరమణ, ఉదయగిరి సర్కిల్ ఆఫీసులో సిఐ .గిరిబాబు, ఎస్ఐ జి .అంకమ్మలతో కలిసి విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిస్‌పి మాట్లాడుతు కూలీల నుండి 3 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగలు నరకడానికి ఉపయోగించిన మూడు గొడ్డళ్ళు, కత్తులు, 5 సెల్‌ఫోన్‌లో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా చాకచక్యంగా విధులు నిర్వహించి ఎర్రచందన అక్రమ రవాణా అడ్డుకొని 6 గురు తమిళ కూలీలను అరెస్టు చేసినందుకు సిఐగిరిబాబును, ఎస్ఐ అంకమ్మను, సిబ్బందిని ఆయన అభినందించారు.

# జిల్లా పురోగతిపై ప్రత్యేక దృష్టి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 25, ప్రభాతవార్త:** జిల్లా ప్రగతి, పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా ప్రతినిధుల ఆలోచనలకు అనుగుణంగా వారి సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుంటూ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబులతో కలిసి మైనింగ్, వ్యవసాయశాఖ, పౌరసరఫరాలు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల ద్వారా జిల్లాలో చేపడుతున్న పనులు, కార్యక్రమాల అమలుపై క్షుణ్ణంగా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఆయా శాఖల ద్వారా చేపడుతున్న పనులు, కార్యక్రమాలను నిర్దేశించిన గడవు లోపు పూర్తి చేసి జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాకు సంబంధించి వివిధ శాఖలపై సమీక్షించడం జరిగిందన్నారు. ప్రధానంగా రైతులకు సాగనీరు అందించే నేపథ్యంలో ఇటీవల కురిసిన వర్షాల వలన ఎక్కడైనా కాలువలు, చెరువులు దెబ్బ తింటే వాటికి మరమ్మతులు చేపట్టి సజావుగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాల వలన అధిక లోడ్‌తో మైనింగ్ రవాణా జరుగుతున్నందున రోడ్డు దెబ్బ తినడం, అక్రమ మైనింగ్ వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడడం జరుగుతుందని వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు తెలిపిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక కమిటీ వేసి అక్రమ మైనింగ్ జరగకుండా నిరోధించడం, అధిక లోడ్‌తో వచ్చే వాహనాలను నియంత్రించడం, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకునేలా ఆ కమటీ ఇచ్చే సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకునేలా నిర్ణయించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వలన ఎక్కడైనా పంట దెబ్బ తింటే పరిశీలించమని ఖరీజ్ సీజన్‌లో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా ముందస్థు ప్రణాళికతో వెళ్లాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో దెబ్బ తిన్న ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖల రోడ్లను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో వాటి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. మొదటి ఫేజ్‌లో చేపట్టిన ఆర్‌అండ్‌బి రోడ్లన్న మరమ్మతు పనులు పూర్తి కావడం జరిగిందని, జిల్లాలోని అన్ని మండలాలను నుడా పరిధిలోకి తీసుకురావడంతో జిల్లాలో అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించే కార్యక్రమం జిల్లాలో జరుగుతున్నవని, ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి తాగునీటటి కొళాయిని ఏర్పాటు చేయాలని, దీనికి గాను రూ.7600 కోట్ల నిధులు మంజూరు చేస్తూ రెండు రోజుల క్రితమే జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని, అందులో జిల్లాకు సంబంధించి రూ. 344 కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని మంత్రి వివరించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేసేలా ముందస్తు ప్రణాళికలను రూపొందించాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మంత్రి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యతా క్రమంలో ఒక పక్క సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సాగునీటి కెనాల్స్, చెరువు మరమ్మతులు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల పనులకు సంబంధించిన బిల్లుల పెండింగ్ తదితర పలు సమస్యలను ఈ సమావేశంలో వెంకటగిరి, కావలి, కందుకూరు, ఉదయగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణంరెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మానుగుంట మహీధర్‌ంరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ విజయరావు, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ టి.బాపిరెడ్డి, నెల్లూరు ఆర్‌డీవో మలోల, జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి, డీఆర్‌డీఏ, డ్వామా పీడీలు సాంబశివాంరెడ్డి, వెంకటరావు, జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవరప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, డీటీసీ చందర్, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి వెంకటేశ్వర్లు, డీపీవో ధనలక్ష్మీ, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం





**కోవూరు, నవంబరు 24 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు సమిష్టి కృషితో వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం, గంగవరం గ్రామాల్లోని గ్రామ సచివాలయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందన్నారు. ప్రతి నెలా 1వ తేది ఇంటి ముంగిటికే వెళ్లి పింఛన్‌లు అందించేలా వలంటీర్లు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారన్నారు. అదేవిధంగా జిల్లాలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు , హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు డిజిటల్ గ్రంథాలయాలు నిర్మాణ పనులు జనవరిలోగా పూర్తికావాలని, ఆ లక్ష్యంతోనే పనులు కొనసాగుతున్నాయన్నారు. జగనన్న పచ్చతోరణం కింద రాష్ట్ర వ్యాప్తంగా కేవలం మన జిల్లాలో 12 లక్షల 70వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోనూ, సచివాలయాల్లోనూ ఈ మొక్కలు నాటేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న ఆర్థిక సంఘం నిధులను గ్రామ పాలకవర్గం ప్రజలకు అవసరమైన ఉపయోగపడే పనులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జిలా స్థాయి అధికారుల పర్యవేక్షణలో జగనన్న కాలనీల్లో నిర్మాణాలు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడమే కాకుండా పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాలను జిల్లా అధికారులతో పాటు మండలస్థాయి అధికారులు కూడా ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారన్నారు. దీని వలన గ్రామ సచివాలయ ఉద్యోగుల్లో మరింత పారదర్శకత ఏర్పడిందన్నారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వం అందించే పథకాలను అర్హత కలిగిన వారందరికీ అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. పింఛన్లు ఇతరత్రా పథకాలు అర్హత కలిగి ఉండి అటువంటి వారు ఎవరైనా ఉంటే ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అంతకు ముందు ఆయన గ్రామ సచివాలయ ఉద్యోగులతో పలు విషయాలపై చర్చించారు. జిల్లా పంచాయతీ అధికారిణి ఎం. ధనలక్ష్మి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, వివిధ శాఖల ఏఈలు పరమేశ్వరలింగం, భాస్కర్‌రెడ్డి, జగదీష్, గ్రామ సర్పంచ్‌లు ఎన్. శ్రీవాణి, వై. లక్ష్మీకుమారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.

# గడచిన మూడేళ్లలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి



**నెల్లూరు టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఎనిమిది సంవత్సర కాలంలో భారతీయ జనతా పార్టీ, మూడున్న సంవత్సర కాలంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏ మేరకు అభివృద్ధి చేశారో చెప్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ సభ్యులు చింతా మోహన్ అన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కొన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తిరగడం జరిగిందని, కనీసం మూడు పూట్ల అన్నం తినడానికి కూడా బియ్యపు గింజలు లేకపోగా నిరుపేదల దగ్గర వంద రూపాయలు డబ్బులు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ముత్తుకూరు మండలంలోని కృష్ణపట్నంలో తొమ్మిది పామాయిల్ ఫ్యాక్టరీల ద్వారా వచ్చే కాలుష్యంతో స్థానిక ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నా జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం దారుణమన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోగులకు సరైన వైద్యం, పిల్లలకు సరైన విద్య, రైతులకు సరైన పురుగు మందులు అందక, నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బ్యాంకుల ద్వారా మహిళలకు పావలా వడ్డీ, సున్నా వడ్డీ, డ్వాక్రా మహిళలకు రుణాలు, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా వేల మంది దళితులకు లక్షాధికారులను చేసి, ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, ఫీజులు, మెస్ బిల్లులు, రేషన్ షాపుల ద్వారా 11 రకాల నిత్యావసర సరుకులు అందజేశామని గుర్తు చేశారు. అయితే భారతీయ జనతా పార్టీ, వైసిపి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏ పథకాలు కూడా ప్రజలకు అందడంలేదన్నారు. అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, అభివృద్ధి కావాలంటే ప్రతి ఒక్కరూ ఒకసారి ఆలోచించి కాంగ్రెస్ పార్టీని తిరిగి ఆదరించి ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఓటరు నమోదుపై అవగాహన పెంచండి



**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 25, ప్రభాతవార్త:** జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ చక్రధర్‌బాబు ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలెక్టోరల్ రోల్స్ 2023లో భాగంగా ఏర్పాటు చేసిన కాంపెయిన్‌ల ద్వారా అర్హులైన వారిని నూతన ఓటర్లుగా నమోదు చేయించాలని కమిషనర్ డి.హరిత ఆదేశించారు. నగరపాలక సంస్థ ఎన్నికల విభాగం తహసీల్దారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ కార్యాలయంలో చాంబర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర జనాభాతో పోల్చితే ప్రస్తుతం ఉన్న ఓటర్ల సంఖ్య తక్కువగా ఉందని తెలిపారు. అర్హులైన ఓటర్ల సంఖ్యను పెంచేందుకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి నూతన ఓటర్ల నుంచి ఫారం 6, 7, 8 క్లెయిమ్‌లను సేకరిస్తారని తెలిపారు. 09.11.2022న ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును బూత్ లెవెల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంచామని, ఓటర్లు పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కమిషనర్ సూచించారు. నూతన ఓటరు నమోదు, ఓటరు వివరాల మార్పు చేర్పులకై అవసరమైన అన్ని ఫారములు అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఓటర్లంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అర్బన్ తహసీల్దారు, ల్యాండ్ అక్విజేషన్ తహసీల్దారు, ఇన్‌చార్జ్ డిసిపి, అర్బన్ డిప్యూటీ తహసీల్దారు, నగరపాలక సంస్థ ఎలక్షన్ విభాగం పాల్గొన్నారు.

## లింగ వివక్ష తీవ్ర నేరం



**ఇందుకూరుపేట నవంబర్ 25 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని బిట్-1 గ్రామ పంచాయితీ పరిధిలో లింగ వివక్ష మహిళలు,ఆడ పల్లిలు భద్రత గురించి అవగాహన,గ్రామ సభ ఎంపిడిఒ కల్పన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ కల్పన మాట్లాడుతు ఆడపిల్లలకు రాజ్యాంగ హక్కుపై ప్రత్యేక అవగాహన కలిగి వుండాలని అన్నారు. తల్లిదండ్రులు ఆడప్లిలల మీద వివక్షత చూపించడం తీవ్రమైన నేరమని అన్నారు. ప్రస్తుతం సమాజంలో నెలకొన్న పరిస్థితులు మహిళలకు సంపూర్ణ రక్షణ ప్రభుత్వం ద్వారా కల్పించిన హక్కులు వాటి ఆచరణ తదితర విషయాలపై వివరించారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.గ్రామ సర్పంచ్ ఈదూరు పద్మమ్మ అద్యక్షత వహించారు. గ్రామ సభలో అద్దంకి మమత,ఉపసర్పంచ్ నీరుకట్టు శ్రీనివాసులు,గృహనిర్మాణశాఖ డివిజనల్ ఇంజనీరు,సహాయ ఇంజనీర్ ,ఎపిఎం ,సచివాలయ,అంగన్‌వాడీ సిబ్బంది, ఎస్ఐ వాసు పొదుపు గ్రూప్ సభ్యులు వాలింటరీలు పాల్గోన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

**కలువాయి నవంబర్ 25 ప్రభాతవార్త** కలువాయి బివిఎన్ఆర్ జడ్‌పి హైస్కూల్ నందు నేడు ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ కలువాయి సబ్ బ్రాంచ్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లునిర్వాహకులు సబ్ బ్రాంచ్ చైర్మన్ పెంచలపుల్లయ్య తెలిపారు.భారతరాజ్యాంగ దినోత్స వంఎన్‌సిసి దేని పురస్కరించుకొని ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.మండలంలోని యువత కార్యక్రమంలో పాల్గోని రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## మేలైన వ్యవసాయసాగు పద్దతులు,దృవీకరణ కార్యక్రమం



**పొదలకూరు నవంబర్ 25 ప్రభాతవార్త** పొదలకూరు మండలంలోని దుగ్గుంటరాజుపాళెంలోని క్లష్టర్ రైతులకుశుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు,సహాయ వ్యవసాయ సంచాలకులునరసోజీరావు ఆద్వర్యంలో మేలై వ్యవసాయ సాగు పద్దతులు మరియు దృవీకరణపైరైతులకు శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజువరి విత్తనం ఎంపిక నుండి పంట కోత కోసుకునే వరకు తీసుకొవాల్సి న జాగ్రత్తలుఎరువుల యాజమాన్యం,పురుగు మందుల వాడకంలో తీసుకొవల్సి న జాగ్రత్తలు అధిక ఎరువులుపురుగుమందుల వాడకంవల్ల కలిగే అనర్దాలను నరసోజీరావు రైతులకు క్షుణ్ణంగా వివరించారు.పొదలకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివనాయక్ పోల్గోని నాడి విదానం ,పురుగుమందులు పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎ వాసు,ఎఇఒ జయలక్ష్మీ,విఎఎలు అశ్వనీ,గోవర్ధన్,శివ,అజయ్,ఆశ్రితజెన్నీ,గ్రామ సర్పంచ్ వెంకటరమణయ్య,ఎంపిటిసి రామిరెడ్డి,గ్రామరైతులు పాల్గోన్నారు.

## మూడు రాజధానులు మాకొద్దు..మూడు మీటర్ల దుప్పటి ఇచ్చి ఆదుకోవాలి




**కావలి, నవంబరు 25 ప్రభాతవార్త** మూడు రాజధానులు మాకొద్దు...మూడు మీటర్ల దుప్పటి ఇచ్చి ఆదుకోండి మహాప్రభో అంటూ దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ముఖ్యమంత్రిని కోరారు. కావలి పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో శుక్రవారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 40 బాలికలకు, 40 బాలురకు సంక్షేమ హాస్టళ్ల వున్నాయన్నారు. దాదాపు ఈ 80 సంక్షేమ హాస్టళ్ళలో వున్న విద్యార్థులు రెండు సంవత్సరాల నుంచి ఒక్క దుప్పటి కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కావలి పట్టణంలోని సంక్షేమ హాస్టల్స్‌లో దోమలు విపరీతంగా పెరిగిపో యాయన్నారు. ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. వాతావరణ పరిస్థితులలో చోటు చేసుకున్న చలిగాలులకు దోమల ఉధృతి పెరిగి విద్యార్థులు తల్లడిల్లిపోతున్నారన్నారు. సంక్షేమ హాస్టళ్ళలో చదువుకుంటున్న బిడ్డలకు నరకం చూపించడం ఎంతవరకు న్యాయమన్నారు. ఒక పక్క మూడు రాజధానులు కడతామని చెప్పేదానికన్నా చలిగాలికి తట్టుకోలేక పోతున్న సంక్షేమ హాస్టళ్ల బిడ్డలకు మూడు మీటర్ల దుప్పటి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 2018లో వున్న మెనూ రేటు 2022లో డబల్ రేటు అయిందన్నారు. గతంలో గ్యాస్ సిలిండర్ 450 రూపాయలు వుంటే ప్రస్తుతం 1100 రూపాయలు పలుకుతుందన్నారు. 40 రూపాయలు వున్న కందిపప్పు నేడు 120 రూపాయలు ధర పలుకుతుందన్నారు. 60 రూపాయలు పామాయిల్ 150 రూపాయలు పలుకుతుందన్నారు. 2018 సంవత్సర ధరలకు ఇప్పుడు భోజనం ఎలా పెట్టగలరని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి దుర్భర దారిద్య పరిస్థితులు ఎప్పుడైనా దాపురించాయా అని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి ఇలాంటి మోసం తగునా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జరుగుమల్లి వెంకటరత్నం, చింతల కృష్ణ, సిహెచ్.మురళి, పెంచలయ్య, వెంకట రమణయ్య, కె.రమణయ్య, దేవరకొండ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి

కావలి, నవంబరు 25 ప్రభాతవార్త ఉపాధ్యాయ బదిలీ షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్లరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కావలి పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి శుక్రవారం గ్రాడ్యుయేట్స్‌ని కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కావలి యుటిఎఫ్ కార్యాలయంలో బోగోలు మండల అధ్యక్షులు బి.మాధవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులను మభ్యపెట్టే మాటలతో ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. 30 వేల ప్రమోషన్లు ఇస్తామని చెప్పిన సియం కేవలం మూడు వేల ప్రమోషన్లు మాత్రమే ఇచ్చారన్నారు. ఆ ప్రమోషన్ల ఉత్తర్వులు కూడా నేటికీ వారికి అందలేదన్నారు. జగన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో వున్న 60 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కెజిబివి ఉపాధ్యాయులకు మినిమమ్ టైమ్ స్కేల్ వర్తింపజేయాలన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి న్యాయం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదగి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు.ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ తోట వెంకటేశ్వర్లు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు ఆకుల రమణయ్య, జనవిజ్ఞాన వేదిక నేతలు పి.జానకిరాం, టి.సుబ్బరామశర్మ, సిఐటియు నేత పి.పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట




**కావలి, నవంబరు 25 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల్ని ఇకనైనా వెంటనే పరిష్కరించకపోతే ఏ నిమిషంలోనైనా సమ్మె బాట తప్పదని మున్సిపల్ కార్మిక నాయకులు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు యండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి గుంజి కిషోర్‌లు మాట్లాడారు. ఈఎస్ఐ, ఈపాస్ కార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుఎఎన్ నెంబరుకు కార్మికుల ఆధార్ లింక్ చేయాలన్నారు. డైలీ వేజ్ కార్మికులను ఆప్కాస్ నందు చేర్చాలన్నారు. కార్మికులకు 12 వేలు, డైలీ వేజ్ కార్మికులు 6 వేలు ఇవ్వాలన్నారు. డైలీ వేజ్ కూలీల పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాల కారణంగా తొలగించిన కార్మికుల ఈపిఎఫ్ సెటిల్‌మెంట్ చేయాలన్నారు. 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సమస్యలు 15 రోజుల్లో పరిష్కారం కాకపోతే సమ్మె చేస్తామని హెచ్చరికలు చేశారు.

## ఎమ్మార్పీఎస్ నేతలపై దాడి చేసిన సిఐని వెంటనే సస్పెండ్ చేయాలి



**కావలి, నవంబరు 25 ప్రభాతవార్త** గుంటూరు జిల్లాలో దళిత మహిళపై అత్యాచారం చేసిన నిందితుల్ని వెంటనే అరెస్ట్ చేయాలని కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగపై నగరపాలెం సిఐ హైమారావు బూటు కాలుతో తన్నడం దుర్మార్గమని ఎమ్మార్పీఎస్ నేతలు దుయ్య బట్టారు. ఎమ్మార్పీఎస్ మహిళలను బూతులు తిడుతూ విచక్షణారహితంగా ప్రవర్తించిన సిఐ హైమారావును వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐ చర్యలను నిరసిస్తూ కావలి జాతీయ రహదారిపై అంబే ద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంఇ ఎఫ్ జాతీయ నాయకులు మందా వెంకటేశ్వర్ల మాదిగ, ఎంఎస్‌పి నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మా దిగ, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి, ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూరు కిరణ్‌కుమార్ మాదిగ, అక్కిలిగుంట ఏసుమాదిగ, బోయిన మనోహర్ మాదిగ, కత్తి శివయ్య మాదిగ,కావలి శీనుమాదిగ, అనిల్ రమేష్ మాదిగ, బోయిర శ్రీరాములు మాదిగ, తదితరులు పాల్గొని మాట్లాడారు. మందాకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

## నాగబాబును కలిసి సత్కరించిన అళహరి సుధాకర్



**కావలి, నవంబరు 25 ప్రభాతవార్త** జనసేన పార్టీ నాయకుడు కొణిదెల నాగబాబును హైదరాబాద్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేన పార్టీ కావలి నియోజకవర్గ నేత అళహరి సుధాకర్ కలిశారు. నాగబాబును దుశ్శాలువాతో సత్కరించి పూలబొకెను అందజేశారు. సూళ్ళూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మలిశెట్టి సుధాకర్‌లు కూడా కలిశారు.ఈ సందర్భంగా కావలి నియోజకవర్గంలో జగనన్న ఇళ్ళపై జరి గిన అవినీతి, రోడ్ల దుస్థితి, ఇసుక, గ్రావెల్ మా ఫియా, రియల్ ఎస్టేట్ కబ్జాలు తదితర దారుణాన్ని నాగబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు అళహరి సుధాకర్ తెలిపారు.కావలి రాజకీయాలపై చర్చించినట్లు తెలిపారు.

## ఆధార్ నమోదును త్వరితగతిన పూర్తిచేయాలి



**చేజర్ల,నవంబర్25ప్రభాతవార్త:** మండలంలో ఆధార్ కార్డులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమ స్యలను త్వరితగతిన పూర్తిచేసేందుకు ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చేజర్ల ఎంపిడిఒ ఎన్.వి జయలలిత పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఆదూరుపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరుగుతున్న ఆధా ర్‌నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. మాముడూరు, చేజర్ల, ఆదూరుపల్లి సచివాలయాల్లో ఆధా ర్‌కేం ద్రాలను ఏర్పాటు చేశామని మండలంలో ఎక్కడైనా సమస్యలుంటే ఆధార్‌కేంద్రాలకు గ్రామాలనుంచి వెళ్ళడం కష్టతరంగా ఉంటుందన్న కారణంతో ఆయా గ్రామాలకే సిబ్బందిని పంపి ఆధార్ సవరణలు, కొత్తకార్డులు తీయిస్తున్నామని ఆమె తెలిపారు. మండలంలో ఆధార్ సమస్యలున్నవారు సచివాలయాలకు వెళ్ళి పూర్తి చేయించుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ బి.శైలజాకుమారి, డిజిటల్ అసిస్టెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు స్థల వివాదానికి పరిష్కారం



**చేజర్ల,నవంబర్25ప్రభాతవార్త:** చేజర్ల మండలం బిల్లుపాడులో ఓ స్థలం విషయమై బిల్లుపాడు రాజేశ్వరి, బిల్లుపాడు లక్ష్మమ్మల మధ్యకొంతకాలంగా జరుగుతున్న వివాదానికి అధికారులు శుక్రవారంతో పరిష్కారం చూపారు.లక్ష్మమ్మ, రాజేశ్వరిలు ఒకే స్థలం తనదంటే తనదంటూ గొడవలుపడి పోలీస్ స్టేషన్‌లో ఫజర్యాదు చేసుకున్నారు. లక్ష్మమ్మ గుడిసె ను రాజేశ్వరి అనుచరులు పీకివేసి ఆమెపై దౌర్జన్యం చేశారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. శుక్రవా రం చేజర్ల తహసిల్దార్ బొమ్మిశెట్టి శివకృష్ణ, సంగం సిఐ రవినాయక్‌లు బిల్లుపాడుకువెళ్ళి స్థలాని న్ పరిశీ లించారు. 27అంకణాల స్థలాన్ని పరిశీలించి అందులో 18అంకణాలను బిల్లుపాడులక్ష్మమ్మకు, 9 అంక ణాల స్థలాన్ని బిల్లుపాటి రాజేశ్వరికి అందజేశారు. అందుకు సంబంధించిన హద్దులను కూడా ఏర్పాటు చేశారు. ఇకపై స్థలం విషయమై ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని ఇరువురికి నచ్చచెప్పి స్థలవివాదాన్ని పరిష్క రించారు.

## భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**చేజర్ల,నవంబర్ 25 ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న భూసమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపేందుకోసం రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్‌జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకాన్ని చేపట్టిందన్నారు. ఈ పథకంలో భాగంగా గ్రామాల్లోని గ్రామ కంఠాలను అభ్యంతరాలు లేని ఇళ్ళ స్థలాలకు సంబంధించి కొలతలు వేస్తారన్నారు. ఇంటి స్థలాలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు లేకపోతే ఆ స్థలంకు సంబంధించి హక్కును కల్పిస్తారని చేజర్ల రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ మొలతాటి గిరీష్ పేర్కొన్నారు. గత 110సంవత్సరాలుగా ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదన్నారు. గ్రామాల్లో ఉన్న భూ సమస్యలన్నింటికి శాశ్వత పరిష్కారాన్ని చూపుతామన్నారు. గ్రామాల్లోని రైతులు, ప్రజా ప్రతినిధులు సహకరించి సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఆయన కోరారు.

## కరేడు ఆర్‌బీకేను సందర్శించిన కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు



**ఉలవపాడు, నవంబరు 25, ప్రభాతవార్త** మండలంలోని కరేడు రైతు భరోసా కేంద్రాన్ని కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శేషగిరి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. మాట్లాడుతూ రబీ వరి సాగులో మెలుకువలు తెలియజేసి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు గురించి రైతులకు వివరించారు. తదుపరి ఖరీఫ్ 2022 సంబంధించిన పంట నమోదు చేసినటువంటి రసీదులను రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల వ్యవసాయాధికారి బి.తిరుమలజ్యోతి, కరేడు-2 వ్యవసాయ సహాయకులు ఆర్.వంశీకృష్ణ(ఇంఛార్జి), కరేడు-2 వ్యవసాయ సహాయకులు జి.మానస ప్రియదర్శిని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అక్షరాస్యతతోనే ఆర్థిక ప్రగతి



వెంకటాచలం, నవంబరు 25, ప్రభాతవార్త: మనిషి ఆర్థికంగా ఎదుగుదలకు క్రమశిక్షణ ఎంతో అవసరమని విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని యూనియన్ బ్యాంకు ముంబై కేంద్ర కార్యాలయ డీజీఎం శుభ్రజిత్ కుహ తెలిపారు. వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి ఎంతో సంపాదించినప్పటికీ ఆర్థిక అక్షరాస్యత క్రమశిక్షణ కొరవడితే ప్రగతి సాధించడం అసాధ్యమన్నారు. అందువలన ప్రజలు ఆర్థిక విషయాల్లో సమతూకం పాటించాలన్నారు. యూనియన్ బ్యాంకు తమ ఖాతాదారులకు అన్ని రకాల సేవలను అందించడంతో పాటు ప్రభుత్వ పథకాలు కూడా సమగ్రంగా అందిస్తున్నామన్నారు. తమ బ్యాంకులో పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం మాస్కన్ అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని డీజీఎం తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన పిల్లల వరకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా జీరో బ్యాలెన్స్ అకౌంట్లను తెరవడం జరుగుతుందన్నారు. వీరికి ఏటీఎం కార్డులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాలు అందించడం, విద్యార్థులకు ఉన్నత విద్యకు రుణాలను మంజూరు చేయడం వంటి అనేక కార్యక్రమాలు యూనియన్ బ్యాంకు అందిస్తుందన్నారు. పొదుపు మహిళలకు, రైతులకు, ఉద్యోగస్థులకు యూనియన్ బ్యాంకు ద్వారా అనేక రకాల రుణాలు అందించి తిరిగి వాటిని సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి చేయూతనందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ పిల్లి జోగిరావు, గ్రామీణ ప్రాంతంలోని కార్మికులు, రైతులు ప్రభుత్వ ప్రవేశపెట్టిన పింఛను, బీమా తదితర పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకు స్వర్ణభారత్ ట్రస్టు సహకారంతో కుట్టు శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం యూనియన్ బ్యాంకు మేనేజర్ దీపక్, ఫణికుమార్, కృష్ణమూర్తి, స్వర్ణభారత్ ట్రస్టు సీఈవో విజయమోహన్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికవ్యతిరేకవిదానాలను ప్రతిఘటిద్దాం




**వలేటివారిపాలెం నవంబరు 25, ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవ్యతిరేకవిదానాలను తీవ్రంగా ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జీవీబీ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు .వలేటివారిపాలెంలో సీఐటీయూ మండల 5వ మహాసభలను నిర్వహించారు. సీఐటీయూ స్దానిక నేత ఆర్ సరస్వతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన ప్రభుత్వవ్యతిరేక చర్యలను తీవ్రంగా ఖండించా రు. కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికలోకానికి తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు తెలిపారు.డిశంబరు 11,12తేదీలలో జరిగే నెల్లూరు జిల్లా 11వ సభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నేతలు చెన్నకేశవులు, సుబాను అంగన్‌ఆడీ ఆర్యకర్తలు వీఆర్ఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

**అధ్యక్షులుగా భారతి:** సమావేశానంతరం మండల సీఐటీయూ నూతన కమిటీ ఎంపిక చేశారు.అధ్యక్షులుగా పీ.బారతి, ఉపాధ్యక్షులుగ జయలక్ష్మి, కార్యదర్శిగా చెన్నకేశవులు, సరస్వతి తదితరులుతో నూతన కమిటీ ఎంపికచేశారు.

## సిఐ దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీయస్ నిరసన



**నెల్లూరు టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఎమ్మార్పీయస్ నేతల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్‌మాదిగని గుంటూరులో అత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలని కోరుతూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లే సందర్భంలో గుంటూరు నగరపాలిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అసభ్యకర పదజాలంతో దురుసు ప్రవర్తన అభ్యంతరకరమని ఎమ్మార్పీయస్ నాయకులు పేర్కొన్నారు. ఈ ఘటన పోలీసు శాఖ తలదించుకునే విధంగా ఒక సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర అధ్యక్షునిపై సిఐ తన బూటు కాలితో తన్నడం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మార్పీయస్ కన్వీనర్ మస్తానయ్య మాదిగ, జిల్లా నాయకులు మందా పెంచలయ్య మాదిగ, కోళ్లగట్ల రమేష్ మాదిగ, ఎమ్మార్పీయస్ నాయకులు మద్దూరు సురేష్ మాదిగ, తీవ్రంగా ఖండించారు. గుంటూరు నగరపాలక సీఐని వెంటనే విధుల నుంచి తొలగించి అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు శేషయ్య మాదిగ, బదిపూడి వివేక్ మాదిగ, కంటేపల్లి చంద్రయ్య మాదిగ, చిడదల శ్రీనివాస్ మాదిగ, మణి మాదిగ, భరత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ భవనాల నిర్మాణ పనులు వేగవంతం



**సైదాపురం, నవంబరు 25, ప్రభాతవార్త:** మండలం లో నిర్మాణంలో ఉన్న సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలు పనులు మరింత వేగవంతం చేయాలని పీఆర్ డీఈఈఏడుకొండలు తెలిపారు. మండల పరిధిలోని కృష్ణారెడ్డిపల్లి, చీకవోలు, కొమ్మిపాడు, చాగణం, అనంతమడుగు, చాగణంరాజుపాళెం గ్రామాల్లోని నిర్మాణంలో ఉన్న సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాల నిర్మాణ పురోగతిని న శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట పీఆర్ ఏఈఈ దయాళ్, జెడ్పిటీసీ సభ్యులు చిత్తులూరు పోలయ్య, సిబ్బంది ఉన్నారు.

## నాడు నేడు పనులపై సమీక్ష




**సైదాపురం, నవంబరు 25, ప్రభాతవార్త:** మండలంలోని పాఠశాలల్లో జరిగే నాడు - నేడు పనులపై ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, మండల విద్యాశాఖాధికారి దయాకరరావు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు - నేడు పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధిపై అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం తీరుపై చర్చించడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

## జెండర్ కార్యక్రమంపై ర్యాలీ




**సైదాపురం, నవంబరు 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సైదాపురంలో జెండర్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో పొదుపు మహిళలు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 20వ తేదీ నుంచి డిసెంబరు 23 వరకు ఒక్కో అంశంపై సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## విజయసాయిరెడ్డి సెల్ పోవడం నాటకం



**ఉదయగిరి నవంబర్ 25 ప్రభాతవార్త** రాజ్యసభసభ్యులు వైసిపి సీనియర్నాయకులు విజయసాయిరెడ్డి సొంత సెల్‌పోన్ చోరికి గురైనట్లు మూడు రోజులు కిందట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు విజయ సా యిరెడ్డి చెప్పడం హాస్యస్పదం,భద్రతాలోపం అని టిడిపి రా ష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పొను న్నబోయిన చెంచలబా బుయాదవ్ ఎద్దేవ చేశారు.రాష్ట్రంలో ఒక పార్లమెంట్ సభ్యుడికి కూడా న్యాయం జరగకుంటే ఇక రాష్ట్రంలో సామాన్యుడికి ఏ మాత్రంరక్షణ కల్పిస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఎల్లవేళలా అన్ని రకాల భద్రత కలిగి ఉన్న విజయసాయిరెడ్డి సెల్‌పోన్ అదృశ్యం కావడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. డిల్లీ మద్యం కేసులో సిబిఐ దర్యాప్తు చేస్తున్న తరుణంలో విజయసాయిరెడ్డి సెల్‌పోన్ పోవడం ఒక నాటకం అని విమర్శించారు.తన సొంత సెల్‌పోన్ బయటపెడితే ఉన్న వాస్తవాలు మద్యం కేసులో బయటకు వసాయని విజయసాయిరెడ్డి తన సొంత సెల్‌పోన్‌ను తానే మాయం చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడం చట్టవ్యతిరేఖ చర్య అని అన్నారు. ఇకనైనా డిల్లీ మద్యం కేసు వాస్తవాలు బయటకు రావాలంటే విజయసాయిరెడ్డి సెల్‌పోన్‌ను వీలైనంత తొందరలో గుర్తించి సమగ్రమైన విచారణ చేపట్టాలని అందులో ఉన్న వైసిపి బడా ,చోటా నాయకులందరు పేర్లను బయట పెట్టాలని టిడిపి డిమాండ్ చేస్తుందని ఆయన డిమాండ్ చేశారు.

## ఆర్‌ఎస్‌ఆర్‌లో మెగా రక్తదాన శిబిరం




**బిట్రగుంట, నవంబరు 25 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఎన్‌ఎస్‌ఎస్, రొట్రాక్ట్ విద్యార్థులు కావలి ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంక్ సహకారంతో శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.ఎన్.రెడ్డి, డైరెక్టర్ కె.రాజారెడ్డిలు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులు 40 మంది ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు వారు ఈ సందర్బంగా పేర్కొన్నారు. ఇప్పటి వరకు కళాశాలలో 44 క్యాంప్‌లు నిర్వహించి 2 వేల 215 యూనిట్ల రక్తాన్ని దానం చేశామన్నారు. రక్తదానం ప్రాణదానం కన్నా గొప్పదని ఆపదలో వున్న వారికి రక్తదానం ఎంతగానో దోహదపడుతుందని వారు తెలిపారు.విద్యార్థులలో చైతన్యం తెచ్చేందుకే ఈ రక్తదాన శిబిరం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వారు బ్లడ్ ఇచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు ఫ్రూట్లు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో కళాశాల ఎవో ఆర్.వి.రమణారెడ్డి, కావలి ఏరియా వైద్యశాల బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ జి.విజయవాణి, సిబ్బంది ఐ.రాజశేఖర్, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ సమన్వకర్త ఎ.కిరణ్‌కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 27న ఉచిత న్యూరాలజీ వైద్యశిబిరం

**బిట్రగుంట, నవంబరు 25 ప్రభాతవార్త** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదిన జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిందు మీనన్ ఫౌండేషన్ సహకారంతో బిందుమీనన్‌చే ఉచిత న్యూరాలజీ వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర తెలిపారు.ఈ శిబిరం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాళెం శ్రీ విఘ్నేశ్వర రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోజరగనున్నట్లు తెలిపారు. పక్షవాతం, మూర్ఛవ్యాధి, తలనొప్పి, మెడనొప్పి, నడుము నొప్పి వ్యాధిగ్రస్తులు తమ పాత రిపోర్టులతో ఈ వైద్యశిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్యం పొందవచ్చునని ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నేడు మండల మీట్

**బిట్రగుంట, నవంబరు 25 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 26వ తేది మండల పరిషత్ సమావేశ మందిరం నందు ఎంపిపి మేకల సుజాత అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడివో ఆర్.గోవిందరావు తెలిపారు. సమావేశానికి అజెండాలో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలి



**గుడ్లూరు, నవంబరు 25, ప్రభాతవార్త** పశువులకు వచ్చే వ్యాధుల పట్ల పశుపోషకులు ముఖ్యంగా తెల్లఆవులు, ఎద్దులు గల రైతులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక గుడ్లూరు పశువైద్యశాల పశువైద్య శాస్త్రనిపుణులు డాక్టర్ మనురూప్ పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో లంపీ చర్మ వ్యాధి వైరస్ వల్ల పశువులు చనిపోవడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధి ఒక్కసారి వస్తే తగ్గడానికి చాలా కాలం పడుతుందని, ఒక్కోసారి అసలు తగ్గకుండా ఉత్పత్తి, శక్తితగ్గిపోయి మేత తినలేక చనిపోతాయి అని తెలిపారు. చర్మం మీద అమ్మవారు లాగా గడ్డలు రావడం, ముందు కాళ్ళు, దొమ్మ, వెనుక కాళ్ళు వాపు రావడం మెల్లగా మేత తగ్గించి జ్వరంతో చనిపోతాయి. ఈ వ్యాధి కొత్త వ్యాధి కావునదీనికి ఇంకా వ్యాక్సిన్ కనుగొనలేదు. ముందస్తు చర్యలో భాగంగా ఈ వ్యాధికి అనుబంధ వ్యాక్సిన్‌ను మన మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వేయడం జరిగింది. కానీ ఈ వ్యాక్సిన్ ఎంత వరకు ఈవ్యాధిని అదుపులో ఉంచుతుంది అనేది ఆ పశువు యొక్క ఇమ్మునిటీ మీద ఆధారపడి వుంటుంది. ఒక్క సారి వ్యాధి వచ్చిన తర్వాత తగ్గు వరకు వైద్యం చేయించుకోవడం తప్ప వేరో అవకాశం లేదు. పశువులకు ఈ వ్యాధి సోకినట్లు అనిపిస్తే ఆర్‌బీకేలలో ఉన్న పశుసంవర్ధక సహాయకుడును కాని మండలంలోని పశు వైద్యశాలను కాని సంప్రదించి వైద్యం చేయించుకోవాలని సూచించారు. వైద్యంతో పాటుగా ఇమ్యూనిటి పెంచడానికి మల్టీ మినరల్, మల్టీ విటమిన్ సిరప్, టాక్సిన్ బయిండర్స్ తగ్గే వరకు వాడాలి అని సూచించారు.

## జగనన్న గోరుముద్ద పథకం పటిష్టంగా అమలు చేయాలి



**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల కొరకు ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద పథకంను మండలంలోని అనిన పాఠశాలల్లో పటిష్టంగా అమలు చేసేలా ప్రధానోపాధ్యాయులు, ఏజెన్సీలు చొరవ తీసుకోవాలని ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలతలు పర్కొన్నారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఈ పథకాన్ని శుక్రవారం వారు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సర్దర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఈ పథకం కింద మరింత పౌష్టికాహారం కలిగించే విధంగా ఈ నెల 21వ తేది నుంచి ముఖ్యమంత్రి మెనూను కూడా మార్చడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో మారిన మెనూ బోర్డులు ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆహారం అందించే పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం వెంకటస్వామి, సీసీలు రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రబాబు, తదితరులు ఉన్నారు.

## డ్రైనేజి పనులకు శ్రీకారం



**బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని చెన్నూరురోడ్డులో డ్రైనేజి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. 2 కోట్ల రూపాయాలు నిధులతో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మంజూరు చేయడం జరిగింది.శుక్రవారం బెడ్‌కాంక్రీట్ పోశారు.పనులను కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు.పనులు వేగవంతంగా చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** ప్రస్తుత సీజన్‌లో సంక్షేమ వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా వసతి గృహ సంక్షమాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఏఎస్‌డబ్లూ మనోజ్ అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో శుక్రవారం కోవూరు, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించిన సంక్షేమాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వసతి గృహంలో విద్యార్థులకు మంచినీటిని వేడి చేసి చల్లార్చి తాగించాలన్నారు. అదేవిధంగా ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్ ముగిసే వరకు విద్యార్థులు వేడి వేడి ఆహారాన్ని అందించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాల గురించి ఈ రెండు మండలాలల్లో ఇంకా 60 ఈకేవైసీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో కార్యాలయ సూపరింటెండెంట్ దయాకర్, రెండు మండలాల సంక్షేమాధికారులు ఉన్నారు.

## నాగేశ్వరరావుకి నివాళులర్పించిన చేజర్ల



**నెల్లూరు నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** వైద్య ఆరోగ్యశాఖలో మేల్ నర్సింగ్ ఆర్డర్లీ మాజీ జిల్లా అధ్యక్షుడు అత్తోట.నాగేశ్వరరావు పార్థివ దేహానికి, హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల.సుధాకర్ నగరంలోని బోడిగాడి తోట, హిందూ స్మశాన వాటికలో శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నాగేశ్వరరావు మంచి ఉద్యోగ్య సంఘ నాయకుడుగా ఉద్యోగుల సమస్యలపై స్పందిస్తూ వారికి అండగా నిలచారన్నారు. రిటైర్డ్ అయి ఏడాది కూడా గడవక మునుపే అనారోగ్య కారణాలతో మృతి చెందడం బాధాకరమని, ఆయన మృతి అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ నివాళిలో సుధాకర్‌తోపాటు హంస జిల్లా కార్యదర్శి కమల్‌కిరణ్, ఏపిజిఈఎఫ్ జిల్లా కార్యదర్శి దేవిరెడ్డి.రమణారెడ్డి, ఐఎన్‌టియుసి మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్.బాబురావు, రిటైర్డ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు హరిబాబు, కార్యదర్శి శ్రీనివాసులు, ఎంఎస్‌ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్, నాయకులు సుబ్రమణ్యం, ప్రసాద్, మోహన్, గౌతమ్‌లు పాల్గొన్నారు.

## నిరుపేద దేవాంగ అంతిమయాత్రకు సాయం



**బుచ్చి నవంబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని జీనిగలవారి వీధిలో నివాసముంటున్న నిరుపేద దేవాంగ కుటుంబానికి చెందిన గుంటూరు సుబ్రహ్మణ్యం (75) మృతి చెందాడు.ఇతనికి ముగ్గురు కుమార్తెలు, చాలా నిరుపేద కుటుంబం, ఎటువంటి ఆదరణ లేదు.మృతి విషయం తెలుసుకున్న దేవాంగ సంఘం నాయకులు తాళ్ల నరసింహస్వామి విషయం తెలుసుకొని జిల్లా దేవాంగ సంఘం వారికి తెలియజేయడంతో వారు స ్పందించారు. జిల్లా దేవాంగ సంఘం వారు అంతిమయాత్రకు సహాయం అందజేశారు.నిరుపేద దేవాంగ అంతిమయాత్ర సాయం పథంలోని శాశ్వతదాతలు పముజుల శ్రీనివాసులు, గౌరబత్తిన హజరత్, కటికాల వెంకటసుబ్బయ్య, చప్పరం రామకృష్ణయ్య, మధిరి శ్రీనివాసులు, నాప జయప్రకాష్ బాధిత కుటుంబానికి సా యం అందించిన దాతలు అని తెలిపారు. అలాగే పన్నెం సుబ్బారావు 2 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో దేవాంగ సంఘం నాయకులు పేనేటి సుబ్రమణ్యం, తాళ్ల నరసింహస్వామి, గుంటూరు గిరి,పముజుల ప్రతాప్,పన్నెం సుబ్బారావు, పడవల అంజయ్య, తాళ్ల వెంకటేశ్వర్లు, పేరిశెట్టిల పాల్గొన్నారు.

## ఉదయగిరి ఆర్‌టిసి డిపో వద్ద నిరసన



**ఉదయగిరి నవంబర్ 25 ప్రభాతవార్త** స్టాఫ్ అండ్ వర్కర్స్ పెడరేషన్ రాష్ట్ర కమీటి పిలుపు మేరకు ప్రవేటి కరణకు వ్యతిరేఖంగా ఉదయగిరి ఆర్‌టిసి డిపోవద్ద ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్మికులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. వేతనం,అలవెన్స్ బకాయిలను సకాలంలో చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని పాలకులు గుర్తించేలా ముందు,ముందు రోజులలో నిరసన కార్యక్రమాలు ఎస్‌డబ్ల్యూఎఫ్ తరపున రాబోయే రోజులలో పెద్ద ఎత్తున చేపడతామని తెలిపా రు. ఈకార్యక్రమంలో యూనియన్‌నాయకులు వెంకటేశ్వర్లు, రవిబాబు,సుదర్శన్,శ్రీనివా సులు,జలీల్,రమణా,తిరుపతి,సుధాకర్,పాల్గోన్నారు.

## డిఎస్‌ఆర్ ట్రస్ట్‌లో కుట్టు శిక్షణ సర్టిఫికేట్లు అందజేత



**అల్లూరు, నవంబరు 25 ప్రభాతవార్త** అల్లూరులోని దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ నందు శుక్రవారం టైలరింగ్‌లో శిక్షణ పొందిన 32 మంది మహిళలకు ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి చేతుల మీదుగా టైలరింగ్ పూర్తి చేసుకున్న సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కెనరా బ్యాంక్ మేనేజర్ సాయిసందీప్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన 9 మంది మహిళలకు కుట్టు మిషన్లు కొనుగోలు కొరకు కెనరా బ్యాంక్ అల్లూరు శాఖ రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ రామచంద్రరావు, ప్రిన్సిపాల్ నాగార్జునరెడ్డి, టైలరింగ్ శిక్షణ ఇన్‌చార్జ్ మజహర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన నటీనటులకు అవకాశం



**నెల్లూరు టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** రామకృష్ణ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబోవు సినిమాలలో నూతన నటీనటులకు అవకాశం కల్పిస్తున్నామని రామకృష్ణ క్రియేషన్స్ నిర్వాహకులు కె.వి. ఎస్. ఎస్. రంజిత్‌కుమార్(నిర్మాత), కె.అశోక్‌కుమార్ (సహనిర్మాత), తిరుపతి కిరణ్ (దర్శకులు) పేర్కొన్నారు. స్థాని క నెల్లూరు ప్రెస్ క్లబ్ నందు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని కె.వి.ఆర్ పెట్రోల్ బంకు సమీపంలోని మ్యూజియం దగ్గర గల రామకృష్ణ క్రియేషన్స్ కార్యాలయంలో ఈ నెల 30 వరకు ఆడిషన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నిర్వహించబోవు సినిమాలలో నూతన నటీనటులకు అవకాశం కల్పించడంతో పాటు నెల్లూరు నగర గ్రామీణ పరిసర ప్రాంతాలలో సినిమా షూటింగ్ చేయబోతున్నామని తెలిపారు. సినిమా రంగం వైపు ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు 8179850182, 9032310382 నెంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. లేదా స్వయంగా సంప్రదించవలసిన వారు కార్యాలయ సమయాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సంప్రదించవచ్చునని అన్నారు.

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాను ఇంటికి పంపేద్దాం




**నెల్లూరు టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** దళితుల అభివృద్ధి సంక్షేమమార్థమై వచ్చే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాను ఇంటికి పంపుదామని సీమాంధ్ర ఎమ్మార్పీయస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని పుర మందిరంలో శుక్రవారం కుల వ్యతిరేక పోరాట సమితి 5వ మహాసభ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పందిటి సుబ్బయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయని దీంతో ఎస్సీల అభ్యున్నతి ప్రశ్నార్థకమైందన్నారు. గడచిన మూడు సంవత్సరాల కాలంలో 16 ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు రద్దు చేయడంలో వైకాపాకి సాటి మరో పార్టీ లేదన్నారు. సమాజంలో బాలికలు మహిళల జీవన సరళి కడు దుర్భర పరిస్థితిలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం 2024లో పరిపాలనలోకి వచ్చినట్లయితే ఎస్సీ, ఎస్టీల జీవన గమనం ఆగమ్యగోచరంగా మారిందన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఐక్యతగా రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాను ఇంటికి పంపించే దిశగా సమన్వయం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుల వ్యతిరేక పోరాట సమితి 19 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకుని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా నేలపాటి రఘురామయ్య, కార్యదర్శిగా ఆలూరు తిరుపాలు, కార్యాలయ కార్యవర్గ సభ్యులు జి.సుధీర్, గోని దయాకర్, ఆత్మకూరు నాగయ్య తదితరులను రాష్ట్ర అధ్యక్షులు రఘురామయ్య ఏకగ్రీవంగా చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నలుమూలల నుంచి కుల వ్యతిరేక పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించిన ప్రసన్న



**వింజమూరు, నవంబర్25ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా ప్రసన్నకుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జ్ ఎంపిడిఒగా బాధ్యతలు నిర్వహిస్తున్న స్వరూపరాణిని కోట మండలానికి బదిలీఅయ్యారు. గతంలో కూడా ఈమె కోట మండలం లో ఇఒపిఆర్‌డిగా బాధ్యతలు నిర్వహించారు. ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించిన ప్రసన్నకుమారి స్థానిక కార్యాలయంలో ఎఒగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల కాలంలో వింజమూరు మండలంలోని ఎంపిటిసి సభ్యులు స్వరూపరాణిని బదిలీ చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ఉన్నారు. ఆ ఫిర్యాదు మేరకు స్వరూపరాణిని బదిలీ చేశారు. అయితే ప్రస్తుతం స్వరూపరాణి సెలవులో ఉన్నారు.

## ఎంపిటిసి సభ్యురాలిపై దాడి చేయడం అమానుషం



**వింజమూరు, నవంబర్25ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం బండగానిపల్లె సిపిఎం ఎంపిటిసి సభ్యురాలి ఇంటిపై అధికారపార్టీ నేతలు దాడిచేయడం అమానుషమని వింజమూరు మండల సిపిఎం పార్టీ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యురాలు విజయమ్మ వారి ప్రాంతంలోని ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలబడుతూ వారికి ఇళ్ళ స్థలాలు ఇప్పించేందుకు ఒకదాతను అడిగి రెండు ఎకరాల భూమిని నివేశ స్థలాలకు ఇప్పించారన్నారు. దీన్ని ఓర్వలేని అధికారపార్టీకి చెందిన కొందరు నాయకులు విజయమ్మ ఇంటిపై దాడి చేయడం దారుణమన్నారు. ఈదాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎంపిటిసి సభ్యురాలపై బయటనుంచి అధికారపార్టీ నాయకులు వ్యక్తులను పిలిపించి గ్రామస్తులను భయభ్రాంతుల్ని చేసేలా వ్యవహరించారన్నారు. అలా దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమయితే సహించేది లేదన్నారు

## సచివాలయాన్ని పరిశీలించి ఇఒపిఆర్‌డి



**సీతారామపురం నవంబర్ 25 ప్రభాతవార్త** బసినేనిపల్లి సచివాలయం ను శుక్రవారం ఇఒపిఆర్‌డి ఎన్ భార్గవి సర్పంచ్ పల్లె విజయమ్మతో కలిసి ఆఖస్మికంగా తనీకి చేయడం జరిగింది. హాజరు రిజిష్టర్ పరిశీలించారు.అనంతరం సిబ్బంది విధినిర్వహణ రిజిష్టర్లను పరిశీలించడం జరిగింది.ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది సచివాలయం పనివేళలో అందుబాటులో ఉండాలని ,బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని,సాయింత్రం మూడు గంటల నుండి 5 గంటల వరకు అందరు అందుబాటులో ఉండాలని తెలియజేశారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గోన్నారు.

## మాజీ వైస్ ఎంపీపీ మృతి



**కోవూరు, నవంబరు 25 ప్రభాతవార్త :** కోవూరు మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కె. విజయ్ కిరణ్ గురువారం హృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం ఆయన మృతదేహాన్ని పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి తదితర నేతలు వెళ్లి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సానుభూతి తెలియజేశారు.

